ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.


# ప్రత్యేక బులెటిన్ నెం. 01/2025

## రాష్ట్ర రైతాంగానికి

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 21.03.2025 (శుక్రవారం) నుండి 23.03.2025 (ఆదివారం) వరకు**


గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

వాతావరణ హెచ్చరిక:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు మూడు రోజులలో (20.03.2025 మధ్యాహ్నం 1300 గంటల నుండి 23.03.2025 ఉదయం 0830 గంటల వరకు) రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి.

హెచ్చరిక:

| | | |
|---|---|---|
| ఈరోజు<br>20.03.2025 1300 గంటల నుండి 21.03.2025 0830 గంటల వరకు | : | రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల,రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి. |
| రేపు<br>21.03.2025 0830 గంటల నుండి 22.03.2025 0830 గంటల వరకు | : | రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 40-50 కి. మీ.) తో పాటు వడగళ్లతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.<br>రాష్ట్రంలోని నిర్మల్, నిజామాబాద్, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి. మీ.) తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి. |
| ఎల్లుండి<br>22.03.2025 0830 గంటల నుండి 23.03.2025 0830 గంటల వరకు | : | రాష్ట్రంలోని కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 40-50 కి. మీ.) తో పాటు వడగళ్లతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.<br>రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి. మీ.) తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి. |

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- రాష్ట్రంలో అక్కడక్కడ వివిధ జిల్లాలలో వడగళ్ళ వర్షాలు కురిసే సూచనలున్నందున రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.
- తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నందున కోసిన పంటలను ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి తరలించవలెను. మార్కెట్ కు తరలించిన దాన్యం తడవకుండా టార్పాలిన్ తో కప్పి వుంచవలెను.
- కోతకు సిద్ధంగా ఉన్న కూరగాయ పంటలను కోసుకోవాలి.
- వర్ష సూచనలు ఉన్న జిల్లాలలో తాత్కాలికంగా పురుగు మందుల పిచికారి చేయడం ఆపాలి.
- వడగళ్ళ వర్ష సూచనలున్నందున పశువులు, మేకలు మరియు గొర్రెలను సురక్షిత ప్రాంతంలో ఉంచవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి